జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

ఆదివారం | 22 | మార్చి | 2026 పేజీలు 10



## ఘనంగా రంజాన్ వేడుకలు

**గంభీరావుపేట మార్చి 21 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలంలో శనివారం రోజున రంజాన్ వేడుకలను ముస్లిం మైనార్టీలు ఘనంగాఈద్ గాహ్ లో ఈదుల్ ఫితర్ నమాజ్ ఉదయం 9:30 గంటలకు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదు ఖతీబ్ మరియు ఇమామ్ హాఫిజ్ అబుల్ కలాం నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలుతెలుపుకున్నారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మత్ ఉల్లా హుస్సేని ఈద్ నమాజ్లో పాల్గొన్నారు.

2

## కరీంనగర్ సీపీకి రంజాన్ శుభాకాంక్షల వెల్లువ



**కరీంనగర్ క్రైం,మార్చి 21,ప్రజాజ్యోతి:** శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకుని కరీంనగర్ 19వ డివిజన్‌లోని సాలెహునగర్ ఈద్గా వద్ద నమాజ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ అలాం హాజరై నమాజ్ లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా స్థానిక 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి-కృష్ణ గౌడ్ సీపీకి స్వాగతం పలికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మత పెద్దలు,డివిజన్ ముస్లిం సోదరులకు ఆమె రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.పవిత్ర రంజాన్ పండుగ శాంతి, సౌహార్దానికి ప్రతీకగా నిలవాలని,సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు



## అంజన్న సన్నిధిలో బండి సంజయ్

మేయర్ కార్పొరేటర్లతో అంజన్నకు ప్రత్యేక పూజలు


కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం మధ్యాహ్నం కొండగట్టుకు వచ్చారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ తోపాటు పలువురు కార్పొరేటర్లతో కలిసి అంజనేయ స్వామిని దర్శించుకున్నారు.

2

## కరీంనగర్ టూటౌన్ ఎస్సై ఆత్మహత్య

- భార్య మృతితో మనస్తాపం
- ఊరి వేసుకొని ఆత్మహత్య
- 5 రోజుల వ్యవధిలో దంపతులిద్దరూ మృతి
- అనాథలైన ఇద్దరు చిన్నారులు
- కరీంనగర్ జిల్లాలో విషాదం

3



## బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**ఇల్లందకుంట మార్చి 21(ప్రజాజ్యోతి):** అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరగనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వోడితల ప్రణవ్ బాబులకు అందజేశారు.

2



## లారీ ఢీ కొట్టి చిన్నారి మృతి

**శంకరపట్నం:మార్చ్ 23 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో లారీ ఢీ కొట్టి ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన హైవేపై జరిగింది అంబేద్కర్ చౌరస్తా దగ్గర ముద్దకమ్మరి వాసులుఈ ఘటనలో రోడ్డు పక్కన గుడిసెలో ఉంటున్న ఓ చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది బాలిక రోడ్డు పక్కన ఆడుకుంటుండగా లారీ వచ్చి ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు ఈ సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు



## విద్యుత్ షాక్‌తో గిరిజన యువ నాయకుడి మృతి



**రాయికల్, మార్చి 21 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. చేపలు పట్టడానికి చెరువుకు వెళ్లిన గిరిజన యువ నాయకుడు గుగ్లవాత్ చిరంజీవి (40) విద్యుత్ షాక్‌కు గురై

మిగతా 2పేజీలో

# అంజన్న సన్నిధిలో బండి సంజయ్

▸మొదటిపేజీ తరువాయి

కేంద్ర మంత్రి ని మేళతాళాలమధ్య పూర్ణకుంభంతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అంజన్న ఆలయం చుట్టూ బండి సంజయ్ ప్రదిక్షణలు చేశారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలోకి వెళ్లిన బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు శాలువా కప్పి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, బోయిన్పల్లి ప్రవీణ్ రావ్,బండ రమణారెడ్డి,మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, సంకుర్తి తిరుపతి, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, బోట్ల ప్రసాద్,పొనగంటి రమేష్, కొల్లూరు గంగాధర్,కార్పొరేటర్లు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనంచేసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



**వేముల వాడ , మార్చ్, 2 1 : ప్రజాజ్యోతి** శనివారం రోజున కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కూమార్ కొండగట్టు దర్శనం కు రాగ సిరిసిల్ల బీజేపీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి వేములవాడ బీజేపీ నాయకులు రేగుల రాజకుమార్ మామిండ్ల లక్ష్మి రాజం కలిసి దర్శనం చేసుకొన్నారు.మామిండ్ల. లక్ష్మి రాజం, రేగుల. రాజకుమార్ 26వవార్డ్ 27వార్డ్ ల అభివృద్ధి గురించి చర్చించి నిధులు కేటాయించవాలిచింది గా కోరారు. కేంద్రమంత్రి సంజయ్ సానుకూలంగా స్పందించినారు

## విద్యుత్ షాక్‌తో గిరిజన యువ నాయకుడి మృతి

▸మొదటిపేజీ తరువాయి



మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం ధర్మాజీపేట్ పంచాయతీ పరిధిలో జరిగింది.గాంధీ తండాకు చెందిన చిరంజీవి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది.ఈ విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు జవహర్ నాయక్, సురేందర్ నాయక్, హరీష్, వెంకటేశ్, అభి, కృష్ణ, రాగి శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## నవోదయ ఫలితాల్లో సత్తా చాటిన శ్యామ్ నాయక్

**: సర్పంచ్ ఫోరం ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**బీర్ పూర్, మార్చి 21,(ప్రజాజ్యోతి):** నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన రంగసాగర్ సర్పంచ్ బోడ సాగర్ కుమారుడు బోడ శ్యామ్ నాయక్ ని శనివారం బీర్ పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం ఘనంగా సన్మానించింది. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అర్షకోట రాజగోపాల్ రావు ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. శ్యామ్ నాయక్ సాధించిన ఈ విజయం మండలానికే గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సర్పంచ్‌లు దీవించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

▸మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలను ఐక్యతను పెంపొందించుకోవాలని, సామాజిక సౌహార్దతను బలోపేతం చేయాలని కోరారు. అలాగే స్థానిక మైనారిటీల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నమాజ్ అనంతరం దేశం మరియు సమాజం శాంతి, భద్రత, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈద్‌గాహ్ నిర్వాహకులు, పట్టణ ప్రముఖులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నమాజ్ నిర్వహణకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

## రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహణ

**ముస్తాబాద్, మార్చ్ 21 ( ప్రజా జ్యోతి ):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున హాజరై ప్రార్థనలు నిర్వహించగా, అఖిలపక్ష నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సర్వపాషా స్థానిక మసీదులో మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలంగాణలో మైనార్టీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఐక్యతను చాటుతూ పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు పంచుకున్నారు. చిన్నా పెద్దా అందరూ కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ముస్తాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేంద్ర రావు, పట్టణ అధ్యక్షుడు ఏదండి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ ఓరగంట తిరుపతి, అగుల్ల రాజేష్, దిటి నరసింహులు, మట్ట రమణారెడ్డి, చెవుల మల్లేష్, కోడె శ్రీనివాస్, చిన్న అంజిరెడ్డి తదితర అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



▸మొదటిపేజీ తరువాయి

మంత్రులను శాలువాలతో సన్మానించి, ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు దేవస్థానం జ్ఞాపికలను అందజేశారు.శ్రీరామనవమి ఉత్సవాలకు కరీంనగర్ ఇన్‌చార్జి మంత్రితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్, ధర్మకర్తలు పరమేష్, నారాయణరెడ్డి, రాజేందర్, మల్లేష్, రామ్‌రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీ పోరులో నాచుపల్లి జట్టు విజయం



**కొడిమ్యాల, మార్చి 21,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన అండర్-20 క్రికెట్ టోర్నమెంట్‌లో నాచుపల్లి జట్టు విజయం సాధించింది. పూడూర్ జట్టుతో జరిగిన ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగగా, నాచుపల్లి జట్టు విజయం సాధించింది. జట్టుకు కోలా శ్రీహర్ష గౌడ్ నాయకత్వం వహించగా, కెప్టెన్ బొడ్డేల్లి ఐజక్ బాబు, వైస్ కెప్టెన్ చిగుర్ల మనోజ్ కీలక పాత్ర పోషించారు. ఆటగాళ్లుగా అభిషేక్, వరుణ్ సందేశ్, లడ్డు, మల్లికార్జున్, అభిరామ్, వినయ్, శశాంక్, శుశాంత్, రిషి, హర్షిత్‌లు జట్టు విజయానికి తోడ్పడ్డారు. ఈ సందర్భంగా బొడ్డేల్లి భరత్, తాళ్లపల్లి విక్రమ్ గౌడ్, గుగ్గిళ్ల గోపి, రాయినవేణి అనిల్, బోగా శ్రీనివాస్, శ్రీమల్ల సాయి తదితరులు అభినందించారు.

# కరీంనగర్ టూటౌన్ ఎస్సై ఆత్మహత్య

- భార్య మృతితో మనస్తాపం
- ఉరి వేసుకొని ఆత్మహత్య
- 5 రోజుల వ్యవధిలో దంపతులిద్దరూ మృతి
- అనాథలైన ఇద్దరు చిన్నారులు
- కరీంనగర్ జిల్లాలో విషాదం





**కరీంనగర్ క్రైం,మార్చి 21,ప్రజాజ్యోతి:** జిల్లాలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది,కుటుంబంలో వరుసగా జరిగిన విషాదాలతో ఒక పోలీసు అధికారి జీవితమే చీకటిలో కలిసిపోయింది,భార్య మృతిని తట్టుకోలేక కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ యాదవ్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.పోలీసుల వివరాల ప్రకారం జమ్మికుంట మండలం సీతంపేట గ్రామంలోని అత్తగారింట్లో ఎస్సై చంద్రశేఖర్ యాదవ్ శనివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు,కాగా ఈ దుర్ఘటనకు ముందు కేవలం అయిదు రోజుల క్రితమే ఆయన భార్య దివ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకుంది.కరీంనగర్ హనుమాన్ నగర్ లో నివాసం ఉంటున్న టూ టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్ భార్య దివ్య కడుపునొప్పి తీవ్రతను భరించలేక గన్నేరు పప్పు తిని ప్రాణాలు తీసుకుంది,ఆమె మరణం కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది,భార్య మృతి తరువాత తీవ్ర మనస్తాపానికి గురైన చంద్రశేఖర్ యాదవ్ మానసికంగా పూర్తిగా కుంగిపోయినట్లు కుటుంబ సభ్యులు,స్థానికులు చెబుతున్నారు,శనివారం ఐదోవ రోజు కార్యక్రమానికి అత్తగారింటికి వచ్చిన చంద్రశేఖర్ తన జీవిత భాగస్వామిని కోల్పోయిన వేదనను తట్టుకోలేక చివరకు ఆయన కూడా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది,5 రోజుల వ్యవధిలోనే దంపతులిద్దరూ మృతి చెందడం అందరినీ షాక్ కు గురి చేసింది,ఈ విషాద ఘటనతో వారి ఇద్దరు చిన్న పిల్లలు ఒక్కసారిగా తల్లిదండ్రుల ప్రేమను కోల్పోయి అనాథలుగా మారడం హృదయ విదారకంగా మారింది,కుటుంబ సభ్యులు,బంధువులు,గ్రామస్థులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు,సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు,అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు,ఆత్మహత్యకు దారి తీసిన ఖచ్చితమైన కారణాలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు,ఈ ఘటనతో కరీంనగర్ జిల్లాలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది,పోలీసు వర్గాల్లోనూ ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది,సహచరులు,ఉన్నతాధికారులు ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.జీవితంలో ఎదురయ్యే కష్టాలను ఎదుర్కోవడానికి మానసిక ధైర్యం అవసరమని,సమస్యలు ఎంత పెద్దవైనా ఆత్మహత్య సరైన పరిష్కారం కాదని పలువురు సూచిస్తున్నారు,

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు పారమిత విద్యార్థి



**కరీంనగర్ టౌన్, మార్చి 21( ప్రజాజ్యోతి )** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కె. విఘ్నేష్ 7వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఈ నెల 18వ తేదీన జిల్లా బాక్సింగ్ అసోషి యేషన్ క్రీడా సమాఖ్య వారి ఆద్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్ బాలుర బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో 80 కేజీల విభాగంలో పారమిత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె. విఘ్నేష్ బంగారు పథకం సాధించి మార్చి 22 నుండి 24 వరకు హైదారాబాద్ లో జరుగనున్న రాష్ట్ర బాక్సింగ్ క్రీడా సమైఖ్య అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 7వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే కె. విఘ్నేష్ ని, బాక్సింగ్ కోచ్ రామకృష్ణ ని ప్రత్యేకంగా అభినందించారు. మరియు పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత సమన్వయకర్త శ్రీనాథ్ లు అభినంధించారు

## మా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ





**గంభీరావుపేట మార్చి 21 ( ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సిరిసిల్ల జిల్లా మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు లచ్చులాగారి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని శనివారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. మరియు కొత్తపెల్లి గ్రామంలోని వివిధ దేవాలయాల వద్ద మరియు బస్టాండ్ వద్ద ఎనిమిది సిమెంటు కుర్చీలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు పెద్దూరి పర్షా గౌడ్ తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రంజాన్ కానుకలు పంపిణీ



**ఇల్లందకుంట, మార్చి 21(ప్రజాజ్యోతి):** రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం మహిళలకు నూతన వస్త్రాలను ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు వస్త్రాలను అందజేశారు. రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రంజాన్ సందర్భంగా ముస్లిం మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ కానుకలు వారికి ఉపయుక్తంగా ఉంటాయని, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసుకుంటూ సంక్షేమ పథకాలను అందిస్తున్నదని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కులమత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాజు, స్థానిక కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## పదవులు పోయినా బలుపు తగ్గలేదా?

**చొప్పదండి, మార్చి 21 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం ఎలాంటి పదవుల్లో లేకపోయినప్పటికీ చొప్పదండి మండలంలోని ఒక ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన కొందరు నాయకులు, కార్యకర్తలకు బలుపు తగ్గ లేదని పలువురు ఘాటుగా విమర్శిస్తున్నారు. పదవిలో ఉన్నన్ని రోజులు వీరి ఆగడాలకు అంతే లేదని, ప్రజలు తగిన గుణపాఠం నేర్పి ఇంట్లో కూర్చోబెట్టారని, అయినా వీరికి బుద్ధి రావడం లేదని విమర్శించారు. పని పాట లేని కొందరు జులాయి (ప్రస్తుతం నాయకులు )ల వల్ల ఆ పార్టీకి వచ్చే ఓట్లు కూడా రాకుండా పోతాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. నాయకులకు చెంచాగిరి చేస్తూ బతకడమే వీరి పని అని, నాయకులు ఏది చెప్తే అది వీరు చేస్తుంటారని అన్నారు. ఇటువంటి పోరంబోకులను వాడుకొని రాజకీయం చేసే కొందరు నాయకుల వల్ల పార్టీ అప్రతిష్ట పాలవుతున్నదని ఆ పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘవిద్రోహ నాయకులకు, కార్యకర్తలకు అధిష్టానం ఎందుకు మద్దతు పలుకుతుందో అర్థం కావడం లేదన్నారు. ఆ పార్టీకి చెందిన ఒక నాయకుని పై ల్యాండ్ సెటిల్మెంట్లు, నేర చరిత్రపై ఎన్నో ఆరోపణలు వచ్చాయి. మరో నాయకుని పై సర్పంచ్ పదవిని అడ్డుపెట్టుకొని కోట్లు సంపాదించాడన్న ఆరోపణలు ఉన్నాయి. వీరు ఇరువురు నాయకులు తమకు అధిష్టానం వద్ద పలుకుబడి ఉన్నదని బెదిరిస్తూ ఎన్నో కుంభకోణాలు చేశారు. తోడుదొంగల మాదిరిగా వ్యవహరించారు. అవినీతి అక్రమాలకు నీకు నేను అండ, నాకు నీవు అండ అన్నట్లు పనులు చక్కబెట్టుకున్నారు. వీరే కొందరు సంఘ విద్రోహులను పెంచి పోషిస్తున్నారు. గతంలో వివిధ నేరారోపణలతో కేసుల్లో ఉండటంతో నాయకుల అనుచరులకు పోలీసులు ఫుల్లుగా "కోటింగ్" ఇచ్చారు. అయినప్పటికీ అనుచరుల ప్రవర్తన, బుద్ధి ఇంకా మారలేదని పలువురు వ్యాఖ్యానించారు. సంఘ విద్రోహ శక్తులకు పదవులు ఇస్తే "కనకపు సింహాసనంబున శునకమును కూర్చుండబెట్టినట్టు" గానే వ్యవహరిస్తారని పలువురు అంటున్నారు. ఇటువంటి వారికి అధిష్టానం వత్తాసు పలకడం మానుకోవాలని సూచించారు.

# జన ఔషధి కేంద్రాలను ప్రజలు వినియోగించాలి

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**





**కరీంనగర్ బ్యూరో,మార్చి 21 (ప్రజాజ్యోతి ):** మెడిసిన్స్ కొనుగోలు సామాన్య ప్రజలకు భారంగా మారుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచించారు.
శనివారం కరీంనగర్ నగరంలోని ముకరం పుర డాక్టర్ స్ట్రీట్‌లో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్యం భారంగా మారకూడదనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకంతో పాటు జన ఔషధి కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపుల్లో మందులు అధిక ధరలకు లభిస్తున్నందున, కొనుగోలు చేయలేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని దేశవ్యాప్తంగా తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ మందులు అందించేందుకు కేంద్రం పెద్ద ఎత్తున జన ఔషధి కేంద్రాలను ప్రారంభించిందన్నారు. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పరియోజన పథకం కిందఈకేంద్రాలునిర్వహించబడుతున్నాయని, బ్రాండెడ్ మందులపై ఖర్చును తగ్గించడం, గ్రామీణ ప్రాంతాల్లో కూడా చౌక ధరలకు మందులు అందుబాటులో ఉంచడం లక్ష్యమన్నారు. జనరిక్ మందుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు.

## విద్య రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం



**కరీంనగర్, మార్చి 21( ప్రజాజ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. గీతా భవన్ చౌరస్తా వద్ద జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 8.22 శాతం మాత్రమే నిధులు కేటాయించడం ప్రభుత్వం విద్యపై చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నప్పటికీ, తక్కువ మొత్తమే కేటాయించడం విద్యార్థులకు అన్యాయమన్నారు. కొన్ని విశ్వవిద్యాలయాలకు మాత్రమే నిధులు కేటాయించి, మిగతా విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.1డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నునావత్ శ్రీనివాస్ నాయక్, నగర నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, బోయిని విష్ణువర్ధన్, సంపత్, సాయి కృష్ణ, అశోక్, అభి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు పొలాస నరేందర్

**వేములవాడ,మార్చ్.21:ప్రజాజ్యోతి** పవిత్ర రంజాన్ పండుగ ముస్లీం సోదర,సోదరీమణులకు పండుగదినము,పర్వదినము,శుభదినము.రంజాన్ పవిత్ర మాసం మీజీవితంలో సుఖశాంతులను,ఆనందాన్ని తీసుకురావాలని కోరుకుంటూ,అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడు తోడుండాలి.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి రూ.21 లక్షల వెండి ఆభరణాల విరాళం





**ఇల్లందకుంట మార్చి 21 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట గ్రామం & మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి భక్తులు ఘనమైన విరాళాన్ని సమర్పించారు. ఉత్సవమూర్తుల అలంకరణ కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి తొడుగులు, వివిధ రకాల ఆభరణాలను శనివారం ఆలయానికి అందజేశారు. కీ||శే|| కోరెం నర్సింహారెడ్డి గారి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ఈ విరాళాన్ని సమర్పించడం విశేషం. ఆయన భార్య శ్రీదేవి గారు, కుమారులు హరీష్ ప్రతాప్ రెడ్డి, హిరేన్ ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో ఈ ఆభరణాలను సమర్పించారు. అర్చకుడిగా సేవలందించిన శ్రీ శేషం రామాచార్యులు గారి ఆధ్వర్యంలో తయారు చేయించిన ఈ ఆభరణాలు మొత్తం 35 రకాలుగా ఉన్నాయి. వీటి మొత్తం బరువు సుమారు 7.64 కిలోలు కాగా, సుమారు రూ.21 లక్షల విలువ కలిగి ఉన్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఉత్సవాల సమయంలో స్వామివారిని మరింత వైభవంగా అలంకరించేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ఇంగిలె రామారావు, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది, ఈవో కందుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. దాతల సేవలను ఆలయ అధికారులు ప్రశంసిస్తూ, భక్తుల సహకారంతో దేవస్థానం అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. భక్తి భావంతో చేసిన ఈ విరాళం ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఆయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన రైతులు



**గంభీరావుపేట మార్చి 21 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా నంగానూరు మండలం నర్మేట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శ న లో భాగంగా గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు శనివారం రోజున సిద్దిపేట లోని నర్మేట ఆయిల్ ఫ్యాక్టరీ ను సందర్శించారు. అక్కడ 150 ప్రదర్శన స్టాళ్లను రైతులు సందర్శించడం జరిగింది .తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఆయిల్ ఫాం ఫ్యాక్టరీను మార్చి 22 నా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నందున ముందుగానే రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రైతే రాజుగా మారాలని ఆలోచనతోటి పూర్తిస్థాయిలో ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం పూర్తిగా మద్దతుగా ఉన్నందున వారికి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి గొప్ప కార్యక్రమంలో పాల్గొన్నందుకు గంభీరావుపేట రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు గేరుగంటి రాజనర్సు , కోటగారి లింగం, మలోతు పంతుల్య నాయక్ , అక్కపల్లి బాలయ్య, అజ్మీరా భాస్కర్ నాయక్,ఏవో ప్రవీణ్ నాయక్ లు మరియు తదితరులు పాల్గొనారు.



## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**గంభీరావుపేట మార్చి 21(ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను శనివారం రోజున పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులుకి పెద్ద కాలువ నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గంభీరావుపేట కు చెందిన ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసి డ్రైవర్ సూరజ్ ను రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్సై పి. అనిల్ కుమార్ తెలిపారు.

# ఎస్సై చంద్రశేఖర్ కు కన్నీటి వీడ్కోలు

ఒకే కుటుంబంలో వరుస విషాదాలు..





**ఇల్లందకుంట మార్చి 21 (ప్రజా జ్యోతి):** ఇల్లంద కుంట మండలం సీతంపేట గ్రామంలో బలవ న్మరణానికి పాల్పడిన కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై చంద్రశేఖర్‌కు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురాగా గ్రామస్తులు, బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీటి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఒకే కుటుంబంలో తక్కువ వ్యవధిలో ఇద్దరు మృతి చెందడం తీవ్ర విషాద కరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో సమస్యలు

- ఖాళీ స్థలం వివాదంపై ఆందోళన



**ముస్తాబాద్, మార్చి 21:(ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నిర్మించిన ఈ ఇళ్లలో నాణ్యత లోపాలు ఉన్నాయని, వర్షాకాలం రాగానే ఇళ్లలోకి నీరు చేరి జీవనం దుర్భరంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలో ట్యాంక్ నీరు నిల్వ ఉండడం, వర్షపు నీరు లోపలికి చేరడం వల్ల బియ్యం, పప్పులు వంటి నిత్యావసర సరుకులు తడిసి నష్టపో తున్నాయని కాలనీవాసులు తెలిపారు. ఇక కాలనీ పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని చిన్నపాటి కార్యక్రమాలు, బతుకమ్మ వేడుకలు మరియు ఇతర అవసరాలకు వినియోగించుకుంటు న్నామని తెలిపారు. గతంలో అదే స్థలాన్ని కాలనీ వాసుల వినియోగానికి ఉంచుతా మని అప్పటి సర్పంచ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఆ స్థలంలో "వివో భవనాలు" నిర్మించేందుకు చర్యలు తీసు కుంటున్నారని, ఇది తమకు అన్యాయం చేస్తున్నట్లుగా ఉందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యా లయాల పేరిట స్థలాన్ని స్వాధీనం చేసుకు నేందుకు ఒత్తిడి తెస్తున్నారని, అధికారుల మాటలతో భయాందోళనకు గురవుతున్నా మని మహిళలు తెలిపారు. ఇప్పటికే ఇళ్ల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తమకు అందుబాటులో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని కూడా దూరం చేయడం తగదని వారు అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నాణ్యతపై సమగ్ర పరిశీలన జరిపి సమస్య లను పరిష్కరించాలని, అలాగే ఖాళీ స్థలాన్ని కాలనీ వాసుల అవసరాలకు వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## కెనాల్ వద్ద రాత్రి డ్యూటీ చేస్తూ లస్కర్ ఉద్యోగి మృతి

- మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు 50లక్షలు ఇవ్వాలని విజ్ఞప్తి



**చిగురుమామిడి/మార్చి 20 (ప్రజా జ్యోతి)** కెనాల్ వద్ద రాత్రి సమయంలో డ్యూటీ చేస్తూ లస్కర్ అనే ఉద్యోగి మృతి చెందిన విషాద సంఘటన కరీం నగర్ జిల్లా చిగురుమా మిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే చిగురుమామిడి ఎస్సై పృధ్వీధర్ గౌడ్,మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన తడిగొప్పుల మల్లయ్య(55) అనే వ్యక్తి చిగురుమామిడి మండలం చిన్నములకనూర్,పీచుపల్లి గ్రామంలోని కెనాల్ కాల్వ మీద తాళ్ల అనిల్ తో కలిసి ఎప్పటిలాగే లాస్కర్ డ్యూటీ చేస్తున్నాడు.డ్యూటీలో భాగంగా ఇద్దరు కలిసి రాత్రి అక్కడే పడుకున్నారు.తెల్లవారుజామున అనిల్ లేచి చూసేసరికి మల్లయ్య కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతకగా గూడ తిరుపతి పొలంలోని మోటర్ నీళ్లు పోసే దగ్గర పడి మృతి చెంది ఉన్నాడని తెలిపారు.మృతుడు మల్లయ్య చిన్న కుమార్తె జంగపల్లి స్రవంతి తన తండ్రి గుండెపోటుతో గాని, ఇతర కార ణాలతో గానిమృతి చెంది ఉంటాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృధ్వీధర్ గౌడ్ తెలిపారు.పేద కుటుంబానికి చెందిన మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవా లని,ఆయనకు 50లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వడమే కాకుండా,వారి కుటుంబానికి చెందిన ఒకరికి ఉద్యోగం కల్పించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా డ్యూటీ చేసే ప్రదేశంలో కనీసం ఉండడానికి రూము కూడా లేదని,రాత్రివేళలో చెట్ల కింద పడుకునే వారని కుటుంబ సభ్యులు రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ లో చేరిన పర్లపల్లి సర్పంచ్



**తిమ్మాపూర్ మార్చి 21( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామ సర్పంచ్ సూరం స్వప్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ కు చెందిన స్వప్న, ఆమె భర్త మహేందర్ రెడ్డి, 1వ వార్డు సభ్యురాలు గొట్టిముక్కల స్వరూప, 8వ వార్డు సభ్యురాలు వీరేండ్ల రజిత, 11వ వార్డు సభ్యురాలు కరివేద రవళి తోపాటు రెడ్డి సంఘం అధ్యక్షుడు గునుకుల మల్లారెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం పర్లపల్లి గ్రామంలో వివో భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేయడానికి ముందు వీరికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ అభి వృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్వప్న మహేందర్ రెడ్డి ప్రభృతులు చెప్పారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, మాజీ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, పర్లపల్లి ఉప సర్పంచ్ గొట్టిముక్కల సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు బుదారపు శ్రీనివాస్ ,గోగూరు నరసింహారెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, వరాల అనిల్, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రీడింగ్ కాంపిటేషన్



**ధర్మారం,మార్చి21(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని పత్తిపాక గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న ఎదుల్ల అధ్యంత్,సమన్విత విద్యార్థులు కాంప్లెక్స్ స్థాయిలో శుక్రవారం నిర్వహించిన రీడింగ్ కాంపిటేషన్స్ లో తెలుగు,ఇంగ్లీష్ జూనియర్ విభాగాల్లో విజే తలుగా నిలిచి మండల స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు ఆధ్వర్యంలో కాంప్లెక్స్ పరిధిలోని పది పాఠ శాలలనుండి వచ్చిన విద్యార్థులకు రీడింగ్ పోటీలు నిర్వహించగా జడ్జిలు అధ్యంత్,సమన్విత లను విజేతలుగా ప్రక టించారు.ఈ సందర్భంగా వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ ఏలేటి పద్మ, ఉపాధ్యాయులు గంగ్రాతి శ్రీలత,అనుమల్ల శారద, సిరిపురం సునీల్,చెక్కపల్లి అరుణశ్రీ,ఉపసర్పంచ్ పూసాల మల్లేశం,వార్డు మెంబర్లు అభినందించారు.

# మండలానికి 1 కోటి 57 లక్షలు నిధులు మంజూరు




కొనరావుపేట, మార్చి.21(ప్రజాజ్యోతి) ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా కొన రావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు 1 కోటి 57 లక్షలు నిధులు మంజూరైనట్లు కొనరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ , తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పలు గ్రామాలకు ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా నిధులు మంజూరు చేశారని అన్నారు. కొలనూరు నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కొరకు ఇరవై లక్షలు ధర్మారం గ్రామానికి ఇరవై లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి ఐదు లక్షలు డ్రైనేజీ కొరకు ఐదు లక్షలు. పల్లిమక్త గ్రామపంచాయతీ భవనానికి ఇరవై లక్షలు అజ్మీర్ తండా ఇరవై లక్షలు కమ్మరిపేట తండా ఇరవై లక్షలు సేవా తండకు ఇరవై లక్షలు మరియు వట్టిమల్ల ఎంపీపీ ఎస్ కు రెండు లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు.నిధులు మంజూరు కై కృషి చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్ బాబు ,జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,లకు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు చింతల పరశు రాములు, సీనియర్ నాయకులు జింక వెంకటి, మోత్కు మోహన్ ,ఎక్కల దేవి జలంధర్ ,యశోదరాజు, బైరగోని శ్రీనివాస్, కదర్ల వికాస్, విజయ్ ,మైలారం వెంకటేష్, పిల్లి వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారంలో ప్రోటోకాల్ వివాదం



**బుగ్గారం, మార్చి 21 (ప్రజాజ్యోతి):** మండలంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతోందని ఆరోపిస్తూ అఖిలపక్షం నేతలు శనివారం బస్టాండ్ లోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహా నికి వినతి పత్రం సమర్పించారు. రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమంలో అధికార పార్టీ నేతలు ప్రోటోకాల్ పాటించ లేదని, అధికారులకు, దళిత మహిళా సర్పంచ్ కు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే చర్యలు తీసు కోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాలిపెల్లి మహేష్, చీర్నేని మల్లేశం, కప్పల నరేష్, సుంకం ప్రశాంత్, పొన్నం సత్తన్న, పాదం సత్తన్న, దసర్తి చంద్రమోహన్, పొలంపెల్లి మల్లేశం, తుడిసెర్ల శంకర్, మూల శ్రీనివాస్, దొరగాండ్ల జగన్, ఉరిమిట్ల భుచ్చన్న, చుక్కారెడ్డి, నక్క గంగారాం, కూతురు పోచమల్లు, కల్లెం మోహన్, కొమ్మినేని కొమురయ్య, కప్పల మల్లేష్, జంగ రమేష్, కప్పల లచ్చన్న, జక్కుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ సభ్యులకు ఘన సన్మానం



**ఇల్లందకుంట, మార్చి21 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలోని శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులను సర్పంచ్ రేణికుంట్ల శ్యామల-కుమార్ ఘనంగా సన్మానించారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు విజ యవంతంగా నిర్వహించి సుమారు రూ.75 వేల ఆదాయం నమోదు చేసి భక్తులకు అన్ని వసతులు కల్పించినందుకు కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల-కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రేణికుంట్ల చిన్న రాయుడు, ధర్మకర్తలు గంకిడి తిరుపతిరెడ్డి, బైరెడ్డి రాజిరెడ్డి, బైరెడ్డి కొండల్ రెడ్డి, వేముల సుధాకర్ రెడ్డి, మర్రి వీరారెడ్డి, కుంట రవీందర్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి, కొక్కుల దేవేందర్, కంపేట సంతోష్, మురహరి రాజు, గొట్టె రాణి-రాజశేఖర్, జోడు శ్రీనివాస్, గుండరపు స్వామి, బలబత్తుల సురేష్, కట్కూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు



**చిగురుమామిడి/ మార్చి 21(ప్రజాజ్యోతి )** చిగురుమామిడి మండలంలో పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ రమజాన్ పర్వది నాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామాల్లోని ఈద్గాల్లో ఈద్ నమాజ్ ను ఆచరించారు. మండలంలోని ఇందుర్తి ,చిగురు మామిడి చిగురు మామిడి ,కొండాపూర్ ముదిమాణిక్యం బొమ్మనపల్లి తదితర గ్రామాల్లో ఆనందోత్సవాల మధ్య ముస్లిం కుటుంబాలు ఈద్-ఉల్-ఫితర్ రమజాన్ పండుగను కనుల పండుగగా జరుపుకున్నారు. ఇందుర్తి గ్రామంలో జీవన గమనాన్ని నేర్పేదే రమజాన్ మాసం అని, మానవీయ విలువలకు తిలోదాకాలిచ్చిన వారికి, రమజాన్ మాసంలో గడిపే జీవన విధానం చక్కటి ఉదాహరణ అని ఇందుర్తి మహమ్మదియ మస్జీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ అన్నారు. శనివారం ఇందుర్తి ఈద్గాలో ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి ముఫ్తి సాదుల్లా సందేశాన్ని వినిపించి, ఈద్ నమాజ్ చదివించారు.గత 29 రోజులపాటు పవిత్ర మైన ఉపవాస దీక్షలు పాటించి అల్లాహ్ మెప్పుకోసం చివరి రోజైన శనివారం, నెల మొదటి రోజును ఈద్-ఉల్-ఫితర్ పండగ రోజున ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించారు. భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కుల మతాల కతీతంగా శాంతి సామరస్యం పరిఢవిల్లాలని ప్రతి మనిషి లోపల మానవత్వ బీజాలు జవజీవాలు పునర్జన్మ నివ్వాలని ఒక మనిషి సాటి మనిషి పట్ల ప్రేమ అనురాగం గౌరవం మర్యాద ఇచ్చి పుచ్చుకునేలా ప్రతి ఒక్కరికి జ్ఞానోదయం కలిగించాలని అల్లాహ్ ను ముస్లింలు ప్రార్థించారు. ఈకార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు ఉస్మాన్ పాషా, ఎక్బాల్, సిరాజ్, అప్సర్, శంషీర్, వార్డు సభ్యులు ఉమ్మర్, నవాబ్, ఖాసీం, రాజ్ మహమ్మద్, నసిర్, జావిద్, బాబామియా, చాన్ మియా, అబ్బాస్, మకబూల్ తదితరులు పాల్గొన్నారు.

## మారుతి కుటుంబానికి అండగా నిలిచిన దాతలు



**మేడిపల్లి,మార్చి 21 ప్రజా జ్యోతి** కష్టం వచ్చినప్పుడు అండగా నిలవడం మానవత్వానికి అసలైన నిర్వచ నమని మరోసారి నిరూపించారు.మేడిపల్లి మండ లానికి చెందిన దాతలు. మండల కేంద్రానికి చెందిన బొంత శివ కట్లకుంట గ్రామానికి చెందిన మారుతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తమ మన సున్నతిని చాటుకున్నారు. కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 50 కిలోల బియ్యంతో పాటు అవసరమైన సరుకులను అందజేయడం జరిగింది. ఈ సహాయం బాధలో ఉన్న కుటుంబానికి కొత్త ధైర్యాన్ని, ఆశను నింపిందని గ్రామస్తులు తెలిపారు.ఇలాంటి కష్టకాలంలో ముందుకు వచ్చి సహాయం చేయడం మానవత్వానికి నిలువెత్తు నిద ర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు పన్నాల రాజేశ్వర్ రెడ్డి, బిరుదు రాజు అశోక్ రాజు, బుయ్య నందు, మోక్షిత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ వర్సెస్ ప్రెస్ , ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**చొప్పదండి మార్చి 21(ప్రజా జ్యోతి):** చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్(బాలురు) లో ఆదివారం ఉదయం 7 గంటలకు పోలీసులు, పాత్రికేయుల మధ్య స్నేహ పూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సిఐ ప్రదీప్ కుమార్, ఎస్సై నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో మ్యాచ్ జరుగుతుందని పేర్కొన్నారు. నిత్యం పని ఒత్తిడిలో ఉండే పోలీసులు, పాత్రికే యుల మధ్య సత్సంబంధాలను పెంపొందించడా నికి, మానసిక ఉల్లాసం కోసం ఈ మ్యాచ్ నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మీడియా ప్రతినిధులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బోర్ మోటార్ బిగింపు

**గంభీరావుపేట మార్చి 21 (ప్రజా జ్యోతి):** గంభీ రావుపేట మండల కేంద్రంలోనిమేజర్ గ్రామ పంచాయతీ 11 వ వార్డు లో మార్కండేయ దేవాలయం పరిధిలో తీవ్ర నీటి కొరత ఉన్నదని ప్రజలు కోరగా వారి నీటి కష్టాలను వార్డ్ సభ్యులు దేవసానికృష్ణ సర్పంచ్ మల్లుగారి పద్మ గారి దృష్టి కి తీసు కెళ్లగా తక్షణమే స్పందించి నిరుపయోగం లో ఉన్న బోర్ బావి లో మోటార్ పంపు సెట్ ను గ్రామ పంచాయతీ నిధులతో వేసి నీటి కష్టాలను తీర్చారు. సర్పంచ్ మల్లుగారి పద్మ మాట్లాడుతూ, ఎండాకాలం ఉన్నందున నీటిని పొదుపు గా వాడుకోవా లని సూచించారు. నీటి కష్టాలను తీర్చినం దుకు వార్డ్ ప్రజలు సర్పంచ్ మల్లుగారి పద్మ గారికి గ్రామ పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి గారికి వార్డ్ సభ్యులు దేవసాని కృష్ణ, కరువారి శంకర్, కు కృతజ్ఞతలు తెలిపారు.



## అంగడి కరపత్రాల పంపిణీ



**ఎల్లారెడ్డిపేట మార్చి 21( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో ప్రతి సోమవారము నిర్వహించనున్న గ్రామ సొంత అంగడి ప్రారంభానికి గ్రామపంచాయతీ సన్నాహాలు చేపట్టింది. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు .గ్రామ సర్పంచ్ అందే సుభాష్ ఉపసర్పంచ్ దేవేందర్ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనెల 23 2026 సోమవారం ఉదయం 9 గంటలకు గ్రామ సంత అంగడిని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అంగడిలో ప్రజల కావలసిన కూరగాయలు, నిత్యవసరం సరుకులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అలాగే అన్ని రకాల కూరగాయల వ్యాపారులు నిత్యవసర వస్తువులను వ్యాపారులు ఈ అంగడిలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రంజాన్ త్యాగం, నియమం, సేవాభావానికి ప్రతీక

**మాజీ ఎంపీపీ చిలుక రవీందర్**



**చొప్పదండి ,మార్చి 21 (ప్రజాజ్యోతి):**
రంజాన్ పండుగ త్యాగం, నియమం, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తుందని చొప్పదండి మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ అన్నారు. శనివారం రుక్మాపూర్ లోని ఈద్గా ప్రాంగణంలో రుక్మాపూర్, కాట్నపల్లి, చాకుంట గ్రామాల ముస్లిం సోదరుల రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీ సోదరుల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యమని, ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో ముస్లిం సోదరులు ప్రాథమిక సదుపాయాలకు నోచుకోకపోవడం బాధాకరమని అన్నారు. ప్రజా ప్రతినిధులు మాటలకే పరిమితం కాకుండా ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు పరిష్కరించాలని, పదవిలో ఉన్నా లేకపోయినా తాను సమస్యల పరిష్కారమే కృషి చేస్తానని చెప్పారు. రుక్మాపూర్, కాట్నపల్లి, చాకుంట గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తానని, ప్రతి ఇంటికి తాగునీరు, మంచి రోడ్లు, మెరుగైన విద్యా సదుపాయాలు అందే వరకు పోరాటం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. మతసామరస్యం దెబ్బతినేలా చేసే ఏ శక్తినైనా ప్రజలు ఖండించాలని, దేశ బలం ఐక్యతలోనే ఉందని, అందరూ కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు



**ముత్తారం మార్చి ,21 (ప్రజా జ్యోతి)** మండలంలోని ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సందర్భంగా నెల రోజుల నుండి దైవ ప్రార్థనలు ఉపవాస దీక్షలతో పవిత్ర రంజాన్ చివరి రోజు ఈద్–ఉల్–ఫితర్ పండుగను అడవి శ్రీరాంపూర్ లో జరుగుతున్న ప్రార్థన స్థలానికి వెళ్లి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం నింపాలని ఆశించారు. వీరితోపాటు యూత్ కాంగ్రెస్ నాయకులు లక్కం రాజు పాల్గొన్నారు. మరియు మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ పాషా, ముత్తారం మండల మైనార్టీ అధ్యక్షులు వాజీద్ పాషా గృహానికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎఎంసి వైస్ చైర్మన్ మద్దెలరాజయ్య, ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మైదం బండ సర్పంచ్. బియ్యాని. శివకుమార్ అడవి శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దేశిని రాజేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, కొట్టే ఉపేందర్, అనవేన. తిరుపతి, చిలువేరి లక్ష్మణ్, రామ్ రాజయ్య తదితరులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రంలో దొంగతనం

**కోడిగుడ్లు అపహరణ**



**ఇల్లంద కుంట , మార్చి 21 (ప్రజా జ్యోతి):** ఇల్లంద కుంట మండలం లోని వాగొడ్డు రామన్నపల్లె అంగన్వాడి కేంద్రంలో జరిగిన దొంగతనం స్థానికంగా కలకలం రేపింది. రాత్రి వేళలో గుర్తుతెలియని వ్యక్తులు కేంద్రానికి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి, చిన్నారులకు పోషకాహారంగా పంపిణీ చేయడానికి నిల్వ ఉంచిన కోడిగుడ్లను అపహరించినట్లు తెలిసింది. ఉదయం కేంద్రం తెరవడానికి వచ్చిన సిబ్బంది తాళం పగిలి ఉండటాన్ని గమనించి వెంటనే గ్రామ పెద్దలకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామ సర్పంచ్ శ్రీలత–రాంబాబు ఘటనను పరిశీలించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారుల పోషకాహారానికి సంబంధించిన వస్తువులనే లక్ష్యంగా చేసుకోవడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అంగన్వాడి కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు

# బడ్జెట్‌పై రైతు సంఘం ఆగ్రహం

**"వ్యవసాయనామ సంవత్సరం" అంటూ బడ్జెట్‌లో కోతలు అన్యాయం**



**ఇల్లందకుంట, మార్చి 21 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం 2026 సంవత్సరాన్ని "వ్యవసాయనామ సంవత్సరం"గా ప్రకటించి, అదే సమయంలో వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం రైతాంగాన్ని విస్మరించడమేనని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శించింది. శనివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రూ.23,179 కోట్లు కేటాయించగా, గత ఏడాది కంటే ఇది తక్కువేనని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటిస్తూ నిధులు తగ్గించడం విరుద్ధమైన చర్య అని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగంలో "క్యూర్, ప్యూర్, రేర్" లక్ష్యాలను ప్రస్తావిస్తూ వ్యవసాయ రంగ ప్రాముఖ్యతను చెప్పినా, బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తూ రూ.1.11 లక్షల కోట్ల మేరకు వాటా అందిస్తున్నప్పటికీ, రైతులకు అవసరమైన మద్దతు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలులో స్పష్టత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూభారతి అమలు నేపథ్యంలో రెవెన్యూ కోర్టుల పునరుద్ధరణ, పహాణి పత్రికలో కౌలుదారుల పేర్ల నమోదు వంటి అంశాలు పక్కన పడిపోయాయని అన్నారు. పంటల బోనస్, కనీస మద్దతు ధరల నిర్ణయంపై స్పష్టమైన విధానం లేకపోవడం రైతులకు నష్టమని పేర్కొన్నారు. పత్తి, వరి పంటలపైనే ఆధారపడి సాగు జరుగుతుండగా, వాటికీ సరైన మద్దతు ధరలు అమలు కావడం లేదని విమర్శించారు. కౌలు రైతులకు రక్షణ లేకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు పెరిగి ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వందలాది మంది రైతులు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఆందోళనకరమని తెలిపారు. పంటల రుణ ప్రణాళికలు అమలులో లోపాలు ఉన్నాయని, లీడ్ బ్యాంకులు రైతులకు అవసరమైన రుణాలు అందించడంలో విఫలమవుతున్నాయని అన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో పంట బీమా, ప్రకృతి వైపరీత్యాల పరిహారం, మార్కెట్ జోక్యం పథకాలకు తగిన నిధులు కేటాయించకపోవడం రైతులకు మరింత భారమని చెప్పారు. ప్రభుత్వ ప్రకటనలకు అనుగుణంగా బడ్జెట్‌ను సవరించి, కనీసం మొత్తం బడ్జెట్‌లో 6 శాతం నిధులను వ్యవసాయ రంగానికి కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

## ఘనంగా రంజాన్



**ఎండపల్లి, మార్చి 21,** మండలంలోని గుల్లకోట లో ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా వద్ద గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ తోఫా కిట్లు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ ర్వదినం సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న తోఫా కిట్లు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.పండుగలు సామరస్యానికి ప్రతీకలని, సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు అందరూ కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు,అనంతరం సర్పంచ్ మల్లేష్ గౌడ్ కి ముస్లిం సోదరులు ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు ,గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోనె సంతోష్ గౌడ్ ,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహకారం

**రాయికల్, మార్చి 21 (ప్రజా జ్యోతి)** మండలంలోని భూపతి పూర్ గ్రామ పద్మశాలి సేవా సంఘ అభివృద్ధికి జగిత్యాల శ్రీమిత్ర హాస్పిటల్ వైద్యుడు వాసాల శ్రీధర్ తమ స్వగ్రామమైన భూపతిపూర్ పద్మశాలి సేవాసంఘ అభివృద్ధికై వాళ్ళ నాన్న స్వర్గీయ వాసాల లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం తన వంతు సహకారంగా రూ.1లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు, వైద్యుడు శ్రీధర్ పద్మశాలి సేవా సంఘం సభ్యులు ధన్యవాదములు తెలుపుతూ అభినందించారు. కార్యక్రమంలో పద్మశాలి సేవాసంఘం అధ్యక్షులు కటుకం సతీశ్, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, సంఘ పెద్ద మనుషులు మామిడాల నర్సయ్య, బోగ సత్తయ్య, వాసాల రమేష్, బండి గంగాధర్, కటుకం భూమనందం, వాసాల రాములు, బోగ లక్ష్మీనారాయణ, జక్కుల రాజేంద్రప్రసాద్ లు పాల్గొన్నారు

## పండిత్ దీన్ దయాల్ ప్రశిక్షణ అభియాన్ ప్రారంభం



**జమ్మికుంట, మార్చి21 (ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కలిసి ఘనంగా ప్రారంభించారు. జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు, బీఎల్ఓ–2లు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శులకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సుమారు 210 మంది కార్యకర్తలు హాజరయ్యారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ పునర్నిర్మాణమే బీజేపీ లక్ష్యమని, కార్యకర్తలు పార్టీ నియమావళి, క్రమశిక్షణ, దేశభక్తి వంటి అంశాలను అవగాహన చేసుకుని ప్రజలకు సేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో శివిరం నిర్వహణ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరామరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కార్యక్రమం ప్రభారి పుప్పాల రఘు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రశిక్షణ జిల్లా సహ కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్, నరేట్ల ప్రవీణ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల విజయ గణపతి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**కథలాపూర్, మార్చి 22(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండల వ్యాప్తంగా శనివారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్దకు ముస్లింలు చేరుకుని నమాజ్ చేసి ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం పెద్దలు ఖురాన్ సూక్తులను బోధించారు. అనంతరం అందరూ ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు ముస్లిం పెద్దలు తెలిపారు. పిల్లలు, యువత ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. పలుప్రాంతాల్లో సామూహిక భోజనాలు ఏర్పాటు చేసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మా తండ్రిని కాపాడండి

### తల్లి లేని అనాధను: శ్రీనాథ్ విజ్ఞప్తి



**ముస్తాబాద్, మార్చి 22 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన పల్నాటి రాజయ్యకు నిన్న రాత్రి ఆకస్మికంగా పక్షవాతం రావడంతో సిద్దిపేటలోని లోహిత్ సాయి హాస్పిటల్‌లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. కుటుంబం అత్యంత పేద పరిస్థితుల్లో ఉండటంతో వైద్య ఖర్చులు భరించడం కష్టంగా మారింది.ఇప్పటికే కుటుంబంలో తల్లి, అక్క, అన్నలు అనారోగ్యంతో మృతి చెందగా, ప్రస్తుతం 12 ఏళ్ల కుమారుడు శ్రీనాథ్ మాత్రమే రాజయ్యకు ఆధారం. తాజాగా తండ్రికి పక్షవాతం రావడంతో బాలుడు పూర్తిగా దిక్కుతోచని స్థితిలో నిలిచిపోయాడు.

"మా నాన్న ప్రాణాలు కాపాడండి.. మీకు తోచినంత సహాయం చేయండి" అంటూ కుమారుడు శ్రీనాథ్ దాతలను వేడుకుంటున్నాడు. దయచేసి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఒక కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు. సహాయం పంపాల్సిన ఫోన్ పే నంబర్: 9618751687 పేరు: పల్నాటి రాజయ్య

## వార్డులను సందర్శించిన సర్పంచ్ దార సురేష్



**ఇల్లందకుంట మార్చ్ 21(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట గ్రామంలోని ఐదవ వార్డులో గ్రామ సర్పంచ్ దార సురేష్ శనివారం ఉదయం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని పలు వీధులు, కాలనీలు, నివాస ప్రాంతాలను సందర్శిస్తూ అక్కడి పరిస్థితులను పరిశీలించారు. స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా ముచ్చటిస్తూ వారి రోజువారీ సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా లోపాలు, కాలువల శుభ్రత సమస్యలు, చెత్త సేకరణలో ఉన్న లోపాలు, వీధి దీపాలు పనిచేయకపోవడం, రహదారుల దెబ్బతినడం వంటి అనేక సమస్యలను ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విన్న సర్పంచ్ దార సురేష్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖ అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి సమస్యను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరచడం, తాగునీటి సరఫరాను సక్రమంగా అందించడం, వీధి దీపాలను మరమ్మతు చేయించడం, రహదారులను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అలాగే ప్రజలు కూడా గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని సర్పంచ్ సూచించారు. ప్రజల సహకారం ఉంటేనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ప్రతి వార్డులో ఇలాంటి పర్యటనలు నిర్వహించి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే విధానాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు సభ్యురాలు దయ్యాల లక్ష్మీ (రంజిత్), వార్డు సభ్యులు పల్లెర్ల శ్రీకాంత్, మంకు కుమార్, మంకు ప్రశాంత్, సమ్మెట రామకృష్ణ, ఎరుకొండ శ్రీనివాస్, అమృత ఓదెలు తదితరులు పాల్గొన్నారు. వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇలాంటి ప్రత్యక్ష పర్యటనలు తరచుగా నిర్వహించాలని కోరారు.

## మున్నూరు కాపు సమావేశం



**ముస్తాబాద్, మార్చి 22 ( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలంలో మున్నూరు కాపు నూతన కమిటీ తొలి సమావేశం మండల అధ్యక్షుడు బొప్ప నర్సయ్య ఆధ్వర్యంలో ముస్తాబాద్ మున్నూరు కాపు సంఘ భవనంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపులు బీసీ జనాభాలో అధిక శాతం ఉన్నప్పటికీ చైతన్యంలో కొంత వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. అందరూ ఐక్యంగా ఉండి కలిసికట్టుగా ముందుకు సాగాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో అవసరమున్న వారికి అందుబాటులో ఉంటూ మున్నూరు కాపుల ఐక్యత, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మండల అధ్యక్షుడు బొప్ప నర్సయ్య మాట్లాడుతూ తనను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని మున్నూరు కాపుల సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటూ, వారి అభివృద్ధి మరియు సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో మెంగని రాజు, మెంగని మనోహర్, శీలం స్వామి, చెక్కపెల్లి రాజు, కుక్కల దేవేందర్, తోట ధర్మేందర్, మెంగని శ్రీనివాస్, ఆది లక్ష్మణ్, బొప్ప శ్రీధర్, శ్రీనివాస్, బొప్ప విష్ణు, శీలం సుధాకర్, రాజు, సురేష్, రాములు, వెంకటయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోటా పోటీగా ఎడ్ల బండ్ల పోటీలు

**గొల్లపెల్లి మర్చి 21 ప్రజాజ్యోతి** గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భాగంగా నిర్వహించిన ఎడ్ల బండి పోటీలలో మొదటి మరియు రెండవ బహుమతి సాధించి నటువంటి తాళ్లగట్టు అంజన్న స్వామి మాదాసు వెంకట శివకి చిల్వకోడూరు గ్రామ సర్పంచ్ మరియు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ మొదటి బహుమతిగా 21,016 రూపాయలు ఇవ్వడం జరిగింది రెండవ బహుమతి గ్రామ ఉప సర్పంచ్ దీటి మహేష్ 10,016 రూపాయలు ఇవ్వడం జరిగిందిమూడో బహుమతి గెలుపొం దిన వారికి భీమ్ రాజు పల్లి 6వ వర్డ్ సభ్యులు రేవల్ల అల్లుడు రాజయ్య గౌడ్ గంగవ్వ 5,016 రూపాయలు ఇవ్వడం జరిగిందిఇట్టి బహుమతి ప్రధనోత్సవ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ వివిధ గ్రామాల సర్పంచులు మ్యాక స్వామి వెంగళా పూర్ సర్పంచ్ మేడిపెల్లి రంరెడ్డి నంది పల్లె సర్పంచ్ ఈర్నాల రాజేశ్వర్ రంగదామునిపల్లె సర్పంచి జెల్లా అఖిల అనిల్ భీమరాజుపల్లి సర్పంచ్ గంగచారి లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్



కాసం రాజశేఖర్ ఆత్మకూర్ సర్పంచ్ రాజం పోచమ్మ తిరుపతి చిల్వకోడూర్ గ్రామ వార్డు సభ్యులు ఓరగంటి లచ్చయ్య గంధం కోమల నర్సయ్య కంపెల్లి మనీషా శ్రీకాంత్ తోట్ల సంధ్యారాణి సురేష్ మాజీ సర్పంచులు వెంకటేశం రాజిరెడ్డి చిర్ర గంగాధర్ కందుకూరి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య, చిల్వకోడూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండి బుజ్జన్న పాక్స్ మాజీ డైరెక్టర్ జంగం నాగయ్య మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ మజ్జు మరియు తదితరులు పాల్గొన్నారు

## పార్టీ నేతలను పరామర్శించిన : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**గొల్లపెల్లి మర్చి 21ప్రజాజ్యోతి** గొల్లపల్లి మండలం ఎనుగుమట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శిం చారు సురిగినేని రాజేశ్వరరావు తల్లి చిన్నమ్మ ఇటీవల మరణించగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం రాజేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు మర ణించిన చిన్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి ఆకాంక్షించారు ఎనుగుమట్ల మండల గ్రామానికి చెందిన ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల మరణించగా మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు బాధిత కుటుంబాన్ని ఓదార్చారు మంత్రి వెంట మండల్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి బీమా సంతోష్ అరవింద్ గౌడ్ వెంకటేష్ గౌడ్ చిర్ర గంగాధర్ పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## అందరికీ పాల ప్యాకెట్స్ అందజేశారు సరే ఈ పాల ప్యాకెట్లు .ఎక్కడివి?




**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 21 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామ సమీపంలో గల .కొత్త కుంట ఒరే వద్ద శుక్రవారం రోజున. అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో. గర్భవతులు. బాలింతలు .పిల్లలకు. అందజే యవలసిన . పౌష్టిక ఆహార.పాల ప్యాకెట్లను. నీటిపాలు .చేసిన సంఘటన తీవ్ర చర్చనీయా అంశంగా మారింది. స్పందించిన ఐసిడిఎస్ .సూపర్వైజర్లు సావిత్రి .పద్మలు .గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాల్లో విచారణ చేపట్టారు .వీరి విచారణలో. అందరికీ పాల ప్యాకెట్లు అందజేసినట్లు. తెలిపారు. మరి ఈ పాల ప్యాకెట్లు ఎక్కడి నుండి వచ్చాయి. అనేదానిపై. పలువురు .ప్రశ్నిస్తున్నారు. దీనికి కారణం పరివేక్షించవలసిన అధికారుల.పర్యవేక్షణ లోపం వల్లనే. ఇలాంటి సంఘటనలు జరుగుతాయని పలువురు అభిప్రాయం వెల భూచ్చుతున్నారు. ఈ సంఘటనపై .సంబంధిత అధికారులు .ప్రజాప్రతినిధులు .ఎవరిపై చర్య తీసుకుంటారో. వేచి చూడాల్సిందే?

## ముత్తారంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్..



**ముత్తారం మార్చి, 21 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో భీఆర్ఎస్ పార్టీ నాయకులు తూటి లచ్చయ్య అనా రోగ్యంతో మృతిచెం దగా మరియు ఇదే గ్రామానికి చెందిన తూండ్ల వెంకటమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని శనివారం రోజు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుం బాలను పరామర్శించి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపి తుటీ లచ్చయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పోతి పెద్ది కిషన్ రెడ్డి, సర్పంచ్ సుధాటి రవీందర్రావు, మాజీ సర్పంచ్ నూనె కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు అలవోజు రవీందర్, చల్ల సమ్మయ్య, రావుల సతీష్, అలగం సారయ్య, మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## అల్లా దివన అందరిపై ఉండాలి.



**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 21 (ప్రజా జ్యోతి)** అల్లా దివన అందరిపై ఉంచి అందరిని సంతోషంగా ఉంచాలని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు .కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాల్లో గల. ముస్లిం సోదరులు. అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్య క్రమంలో. వివిధ గ్రామాల సర్పంచ్. మాజీ ఎంపీటీసీలు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 21 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. కూనారం గ్రామానికి చెందిన .కంజూల మాదునయ్య 50 సంవత్సరాల రైతు. వ్యవసాయ భూములను కౌలుకు తీసుకొని. వ్యవసాయం చేసేవాడు. మేస్త్రి పని చేసేవాడు.మేస్త్రి పని దొరకక .పంటలు సక్రమంగా పండ కా. పెట్టుబడులకు .తెచ్చిన. అప్పు తీర్చే యోగం కానరాక. జీవితంపై విరక్తి చెంది. క్రిమిసంహారక మందు. సేవించాడు .అది గమనించిన పలువురు .చికిత్స నిమిత్తం పెద్దపెల్లి ఆస్పత్రిలో చేర్పించారు .చికిత్స పొందుతూ. పరిస్థితి విషమించి.మృతి చెందాడు. మృతుడి భార్య స్వరూప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. పోలీసులు కేసు నమోదు. చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## గేట్ ఫలితాల్లో కొడిమ్యాల యువకుడి ప్రతిభ



**కొడిమ్యాల, మార్చి 21,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన యువకుడు ముమ్మాడి రాజసింహ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో ఆల్ ఇండియా ర్యాంక్ 57 (స్కోరు-664)వ ర్యాంకు సాధించాడు. కేరళ రాష్ట్రంలో ఏరో స్పేస్ ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న రాజసింహ ఇటీవల ఇస్రోలో సైంటిస్ట్/ఇంజనీర్ గా ఉద్యోగం సాధించాడు.తల్లి తండ్రులు ముమ్మాడి ఉమారాణి-రాజశేఖర్ ప్రభుత్వ టీచర్ గా పని చేస్తున్నారు.తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదివి ఈ ర్యాంకు సాధించినట్లు రాజసింహ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, యువకులు ఆయనను అభినందించారు.

### ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నం..

## చికిత్స పొందుతూ మృతి



**కొడిమ్యాల, మార్చి 21,(ప్రజాజ్యోతి):** ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శనివారం కొడిమ్యాల మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం...నాచుపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ల పవన్ (27) ఏడు సంవత్సరాల క్రితం డైరీ ఫామ్ ప్రారంభించాడు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా నష్టాలు రావడంతో అప్పులు పెరిగాయి.
బ్యాంకు లోన్ భారంతో తీవ్ర మనస్తాపానికి గురైన పవన్ ఈ నెల 13న ఇంట్లో పురుగుల మందు సేవించాడు. కుటుంబ సభ్యులు గమనించి అతడిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మార్చి 21న మృతి చెందాడు. మృతుడి తండ్రి రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**కొడిమ్యాల, మార్చి 21,(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరం నుంచి నాణ్యమైన పోషకాలతో కూడిన అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని అందిస్తామని శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వం వెల్లడించింది. ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ 475 అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడంతో విద్యార్థుల ఆరోగ్యం మెరుగై, విద్యలో మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఈ పథకం వల్ల ప్రవేశాలు, హాజరు శాతం పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామాల నుండి పట్టణాలకు వచ్చి చదువుతున్న విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.గోపాల్, సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, కోశాధికారి చెలిమల జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు భాస్కర్, సుమన్, శ్రీకాంత్, శ్రీనివాస్, విక్రమ్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు.. క్రికెట్ ముద్దు



**కొడిమ్యాల, మార్చి 21,(ప్రజాజ్యోతి):** 'డ్రగ్స్ వద్దు.. క్రికెట్ ముద్దు' నినాదంతో కొడిమ్యాల మండల స్థాయి అండర్-20 బాలుర క్రికెట్ టోర్నమెంట్ స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఉగాది సందర్భంగా ప్రారంభమైన ఈ పోటీలు శనివారం సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లతో ముగిశాయి.
విజేతలకు మొదటి బహుమతిగా రూ.1500, రెండో బహుమతి గారూ.1000ను ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య అందించారు. మొదటి, రెండో కప్‌లను 4వ వార్డ్ సభ్యుడు పర్లపల్లి అఖిల్ ప్రదానం చేశారు ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు మళ్లాలని సూచించారు. క్రీడలతో ఆరోగ్యం, భవిష్యత్ అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. అఖిల్ మాట్లాడుతూ యువత కష్టపడి సాధన చేస్తే తాను సహకరిస్తానన్నారు. టోర్నమెంట్ నిర్వహకులుగా బత్తిని సుమంత్, హుజులు వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు రాపర్తి లక్ష్మణ్, పీడీ బల్కం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో మల్టీ జోన్ - 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు









**వేములవాడ,మార్చ్,21:ప్రజాజ్యోతి.** ప్రముఖ పుణ్యక్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భీమేశ్వర ఆలయంలో మల్టీ జోన్ – 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ గారు శనివారం రోజున స్వామి వారికి ఐజిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ ఆలయానికి మల్టీ జోన్ – 1ఐజిపి వచ్చిన సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ ఈ.ఓ రమాదేవి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఐజిపి పోలీస్ అధికారులతో మాట్లాడుతూ... దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడకు దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివస్తారని, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆలయ ఈ.ఓ రమాదేవి,వేములవాడ,సిరిసిల్ల,డీఎస్పీలు శ్రీనివాస్,నాగేంద్రచారి,ఇన్స్పెక్టర్ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు..